అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 03 జూన్ 2023

గ్యాస్ సిలిండర్ లీకై బాలికకు గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ లీకై బాలికకు గాయాలు అయ్యాయి. తాడ్వాయికి చెందిన శృతి అనే బాలిక వంట చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా గ్యాస్ లీకై మంటలు లేచాయి. వెంటనే స్పందించిన బాలిక గ్యాస్ సిలిండర్‌ను బయటకు తీసుకువెళ్లే క్రమంలో మంటలు ఎక్కువై అక్కడే ఉన్న కూలర్ కాలిపోయింది. బాలికకు రెండు కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా అగ్ని మాపక కేంద్రం వారు వచ్చి మంటలు ఆర్పి చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిపోయినట్లు అయిందని స్థానికులు వాపోతున్నారు.

బైక్‌లో నుంచి బంగారు నగలు, నగదు బ్యాగు చోరీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కు చెందిన వ్యాపారి సయ్యద్ మస్తాన్ గురువారం మధ్యాహ్నం బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల యూనియన్ బ్యాంకులో గోల్డ్ లోన్ చెల్లించి 16 తులాల బంగారం తీసుకున్నారు. అక్కడి నుంచి 1,85,000 నగదు డిపాజిట్ చేయడానికి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ కు తన ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. అక్కడ జనం రద్దీగా ఉండడంతో మోటార్ సైకిల్ కవర్లో 16 తులాల బంగారం 1,85,000 గల బ్యాగు పెట్టుకొని గోశాల ఏరియాలో గల ఏ -వన్ చికెన్ సెంటర్ కు గుడ్లు కొనుగోలు చేయడానికి వెళ్ళాడు .అక్కడ వాహనాన్ని నిలిపి గుడ్లు తీసుకుని వచ్చేలోపు గుర్తు తెలియని వ్యక్తులు బంగారం, నగదు గల బ్యాగును దొంగిలించినట్లు బాధితుడు తెలిపినట్లు పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సబ్బండ వర్గాల సబురం

- తొమ్మిదేండ్లలో ఎనలేని ప్రగతి
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





నిజామాబాద్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి.. ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యప్రదర్శన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రత్యేక రాష్ట్ర ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తి కాగా.. ఎనలేని ప్రగతి సాధించామని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తొమ్మిదేండ్ల సూపరి పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని, పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో సబ్బండ వర్గాలు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు - భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై తన ప్రసంగం ద్వారా విశదపరిచారు.

వ్యవసాయ, ఉద్యానవన పట్టు పరిశ్రమలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, వైద్యారోగ్య, మత్స్య, విద్య మిషన్ భగీరథ, నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమం తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహూకరించి అభినందించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, ప్రభుత్వం వారికి అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి భరోసా కల్పించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను తమ కట్టూ, బొట్టు, ప్రత్యేక వేషధారణలతో ఆవిష్కరింపజేశారు. డిచ్‌పల్లి మానవతాసదన్ కు చెందిన బాలబాలికలు పోతరాజు, బతుకమ్మ, అమ్మోరు, డప్పు కళారూపాలను ప్రదర్శిస్తూ అందరి మన్ననలు చూరగొన్నారు. ఎంతో అలవోకగా యోగాసనాలు ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు విఘ్నేశ్వరుడిని స్తుతిస్తూ ఏకదంతాయ గేయంపై నృత్య ప్రదర్శన ఇచ్చారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకులం విద్యార్థులు పేరిణి నృత్య ప్రదర్శనతో జానపద కళ ఔన్నత్యాన్ని చాటారు. ఎవరికివారు చిన్నారులు పోటాపోటీగా చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రదర్శనలు ముగిసిన అనంతరం చిన్నారుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని అభినందిస్తూ ప్రోత్సహించారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీ ఎన్ జీ ఓ ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రక్తదానం చేయడం పట్ల మంత్రి వారిని అభినందించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రాజేశ్వర్, వీ.గంగాధర్ గౌడ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ నీతూకిరణ్, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, చంద్రశేఖర్, ట్రైనీ అదనపు కలెక్టర్ కిరణ్మయి, అదనపు సీ.పీ గిరిరాజా, డీఎఫ్ఓ వికాస్ మీనా తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళి అర్పించారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం,14 ఏళ్ల కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం కల సాకారం అయ్యిందని మంత్రి వేముల అన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అనేక రంగాల్లో యావత్ దేశానికి దిక్సూచిగా నిలుస్తూ సగర్వంగా తలెత్తుకుని నిలబడిందని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో ఇకముందు కూడా తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.



భూపోరాట కేంద్రంలో పేదలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

అడిగితే ఇవ్వరు..
పోరాడితేనే ఇండ్ల స్థలాలు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగానే పేదలకు ఇళ్ల స్థలాలు రావడం లేదు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేయటంతో పేదల జీవితాలు మరింత దిగజారిపోతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. పేదరికం నివారిస్తామని నిరుపేదలకు పక్కా ఇండ్లను నిర్మించి ఇస్తామని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని పైగా నిత్యవసర సరుకుల ధరలను అడ్డు అదుపు లేకుండా పెంచడంతో పేదల బతుకులు మరింత దిగజారుతున్నాయని అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కంఠేశ్వర్ ప్రాంతంలో చేపట్టిన భూపోరాట కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడారు. పేదలకు ఉపాధి అవకాశాలు లభించక అర్ధాకలితో జీవిస్తున్నారని, కనీసం నివసించేందుకు ఇల్లు లేక ఇబ్బందులను భరించలేక అనేకమార్లు అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు నిర్మాణం కొరకు ఇంటి స్థలాల మంజూరు కొరకు అర్జీలు పెట్టుకున్నా మొరపెట్టుకున్నా స్పందించడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఐక్య పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారమ వుతాయని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి హామీ ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చకపోవటం ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని ఆయన విమర్శించారు. ఇండ్ల స్థలాలు వచ్చేవరకు ప్రజలందరూ ఐక్యంగా కుల మతాలకు అతీతంగా పోరాడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, నగర నాయకులు సుజాత బే రంగుల కష్ణ, నల్వాల నరసయ్య, కటారి రాములు, కళావతి ఇతరులు పాల్గొన్నారు.

గీతాలాపనలో తికమక



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు తికమక పడ్డారు. మువ్వెనల జెండా ఎగురవేసిన తరువాత ఏ గీతం ఆలపించాలో తికమక పడ్డారు. కొన్ని చోట్ల జనగణమణ ఆలపించగా మరికొన్ని చోట్ల జయ జయ జయయే తెలంగాణ గీతం ఆలపించారు. ఎక్కడ ఏ గీతం ఆలపించాలో తెలియక అధికారులు ప్రజాప్రతినిధులు తికమక పడ్డారు. గీతం ఆలపించడానికి పిల్లలు రాక పోవడంతో సెల్‌ఫోన్ ద్వారా గీతం ఆలపించారు. అధికారులే తికమక పడడంతో గీతం అలపించడానికి వచ్చిన ప్రజలు ఏమి జరుగుతుంది అంటూ ప్రశ్నించారు. బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలంలో ఇలా తికమక పడడంతో అధికారులకు వివరణ కోరగా రెండు గీతాలు ఆలపించవచ్చునని అన్నారు.

రైతు దినోత్సవ సంబురానికి సర్వం సిద్ధం

- అందంగా ముస్తాబైన రైతు వేదికలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించనున్న రైతు దినోత్సవ సంబరానికి సర్వం సిద్ధం చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గల 106 రైతు వేదికలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాల వెలుగులతో రైతు వేదికలన్నీ సరికొత్త శోభతో కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం దశాబ్ది ఉత్సవాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. సాగు రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి అవలోకనం చేస్తూ, ముందస్తుగా పంటలు వేసుకోవాల్సిన ఆవశ్యకత, ఆయిల్ పామ్ సాగుతో సమకూరే లాభాలు తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు రైతులకు అవగాహన కల్పించనున్నారు. అన్నదాత శ్రేయస్సే ధ్యేయంగా దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా కార్యక్రమాల ద్వారా చేకూరుతున్న ప్రయోజనాల గురించి లబ్దిపొందుతున్న ఆదర్శ రైతులు తమ అనుభవాలను వ్యక్తపర్చనున్నారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతి రైతు వేదిక వారీగా వివిధ విభాగాలకు ప్రత్యేక అధికారులను నియమించి, నిశిత పర్యవేక్షణ జరుపుతున్నారు. రైతులు అందంగా అలంకరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో ర్యాలీగా రైతు వేదికలకు తరలివచ్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ అందరికీ ఆహ్వానాలు అందించారు.



ముస్తాబు అయిన రైతువేదిక

5 నుండి అడ్వాన్స్ ఇంటర్ సప్లిమెంటరీ ప్రాక్టికల్స్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2022-23 విద్యా సంవత్సరానికి గాను ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు, ప్రాక్టికల్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 5 నుండి అడ్వాన్డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు నిజామాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఖిల్లా) లో నిర్వహిస్తారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల ఇతర అన్ని కళాశాలలకు సంబంధించిన సైన్స్ గ్రూపు లు, అన్ని ఒకేషనల్ గ్రూపులకు సంబంధించిన విద్యార్థులం దరికీ నిజామాబాదులోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (ఖిలా) లోనే ప్రాక్టికల్స్ నిర్వహిస్తారని తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు, సంబంధిత గ్రూపుల అధ్యాపకులు విద్యార్థులకు ఈ విషయాన్ని కచ్చితంగా తెలియజేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల హాల్ టికెట్లు ఆయా కళాశాలల్లోని లాగిన్ లో ఇంటర్ బోర్డు ఆన్లైన్లో పొందవచ్చని తెలిపారు.

5నుండి రేషన్ డీలర్ల నిరవధిక సమ్మె



మాట్లాడుతున్న అతిమెల నగేశ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 3 నుండి బియ్యం పంపిణీ నిలిపివేసి, జూన్ 5 నుండి నిరవదిక సమ్మెలో పాల్గొంటామని రేషన్ డీలర్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు అతిమెల నగేశ్ తెలిపారు. జిల్లా రేషన్ డీలర్ల సమావేశం నగరంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని 29 మండలాల అధ్యక్షులు పాల్గొని సమ్మెపై ఏకగ్రీవంగా తీర్మానించినట్టు తెలిపారు. గత నెల 22న పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్య కార్యాచరణ కమిటీ తో చర్చలు జరిపి, ఒక వారంలోగా గౌరవ వేతనం లేదా క్వింటాలుకు 250 కమీషన్ అనే అంశాల తోపాటు దీర్ఘకాలికంగా అపరిష్కృతం అవుతున్నా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి జి.ఓ.లు విడుదలయ్యే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు అని అన్నారు. అయినను నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఎలాంటి జి.ఓ. విడుదల కనందున జూన్ 5 నుండి రాష్ట వ్యాప్తంగా రేషన్ డీలర్లు సమ్మె బాట పట్టాలని నిర్ణమయించినట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పోల్కం గంగాకిషన్,కార్యదర్శి పార్థ సారథి, కోశాధికారి ఖమర్ ఖాన్, నగర కార్యదర్శి ప్రవీణ్ యాదవ్,రూరల్ అధ్యక్షురాలు కల్పన,జక్రాన్ పెల్లి రమేష్ వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మా భూముల ఆకాంక్షల మాటేమిటి ?

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దమవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంబరాలు చేస్తున్నది. సంబరాలు సరే మరి మా భూముల పట్టాల మాటేమిటి? మా నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నీళ్లు, నిధులు నియామకాలు, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం,ఏ మేరకు సాధించుకున్నామని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ ప్రశ్నించారు. శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ గ్రౌండ్ లో తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివాస్ సభ నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు.

తెలంగాణ.. దేశానికే రోల్‌మోడల్

అన్ని రంగాల్లో ముందంజ

ఆవిర్భావ వేడుకల్లో స్పీకర్ పోచారం

నవతెలంగాణ-కామారెడ్డి

9 సంవత్సరాల అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. రాష్ట్రంలో, కామారెడ్డి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. ప్రజా భాగస్వామ్యం, ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో కామారెడ్డి జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపామని చెప్పారు.

నిర్మాణాత్మకం.. దార్శనికం.. పాదర్శకం

'పోరాటాలు, త్యాగాలతో, ప్రజాస్వామ్య పంథాలో సాగిన స్వరాష్ట్ర సాధన మహెూద్యమంలో పాలు పంచుకున్న వారందరికీ శుభాభివందనాలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరు లందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను మనం ఉత్సాహపూరిత వాతావర ణంలో నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేండ్ల స్వల్పకాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దు కున్నది. ప్రజా సంక్షేమం లోనూ, అభివృద్ధిలోనూ యావత్ దేశానికే ఆదర్శ ప్రాయంగా నిలిచింది. "తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుంది" అని చెప్పుకునే స్థాయికి చేరుకున్నది. ఇది రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. ముఖ్యమంత్రి మానవీయమైన దృక్పథం, నిర్మాణాత్మకమైన ఆలోచన, దార్శనికమైన ప్రణాళికా రచన, పారదర్శకమైన పరిపాలన వీటన్నిటి కలయిక అయిన 'తెలంగాణ మోడల్' నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతున్నది.



కామారెడ్డిలో జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ పోచారం

ఆర్థిక మాంద్యం, కరోనా వంటి సంక్షోభాలు ఎదురైనప్పటికీ తట్టుకొని తెలంగాణ బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడగలిగింది. సంక్షోభ సమయాలలోనూ సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయగలగడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైంది. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నాం. అప్రతిహతంగా కొనసాగుతున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో కామారెడ్డి జిల్లా తనకంటూ ప్రత్యేకత నిలుపుకుంటూ అన్ని రంగాలలో అంతకు ముందెన్నడూ లేని విధంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుంది'.

పండుగలా వ్యవసాయం:

ప్రాథమిక రంగమైన వ్యవసాయ అభివృద్ధియే, ఇతర రంగాల అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తుంది. సుసంపన్నమైన వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ నేడు దేశానికి దిశా నిర్దేశనం చేస్తున్నది. తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాలలోనూ అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు ఖర్చు చేయగా, రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి 2023 జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసింది. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతుల కళ్ళలో దీనత్వం తొలిగి, ధీరత్వం తొణికిసలాడుతున్నది. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం, రైతు వేదికలు, పంట కల్లాల నిర్మాణం, రైతు బంధు సమితుల ఏర్పాటు.. ఒకటా.. రెండా... లెక్కకు మించిన అద్భుతమైన పథకాలను, సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చారు.

సాగుజలాలు, భూగర్భ జలాల లభ్యత పెరగడం వల్ల కామారెడ్డి జిల్లాలో వాన కాలంలో ఐదు లక్షల 11 వేల 579 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. యాసంగిలో నాలుగు లక్షల 26 వేల 489 ఎకరాలలో పంటల సాగు చేపట్టారు. రైతుబంధు పథకం ద్వారా జిల్లాలోనే ఇప్పటివరకూ 10 విడతల్లో సుమారు 2 లక్షా 79 వేల 352 మంది రైతులకు 2,289 కోట్ల 88 లక్షల రూపాయలను ముందస్తు పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలలో నేరుగా జమ చేశారు. ఈ యాసంగి లో 252 కోట్లు 76 లక్షల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల నృత్యప్రదర్శన

రైతుభీమా పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలతో అకాల మరణం చెందిన 5 వేయి 453 మంది రైతుల కుటుంబాలకు 272 కోట్ల 65 లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లించాం. కామారెడ్డి జిల్లాలోని 104 క్లస్టర్ ల పరిధిలో 22 కోట్ల 88 లక్షలతో రైతువేదికల ను నిర్మించాం'మని వెల్లడించారు.

విద్యుత్ రంగం

'అన్ని రంగాలకు 24 గంటలతో పాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశల వ్యాపించింది. తెలంగాణాలో కరెంటు కోతలు పవర్ హాలిడేలకు శాశ్వత ముగింపునిచ్చి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారు. వ్యవసాయ బోర్లకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం. వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు, ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్ లకు వెళ్ళుతున్న నదీ జలాలు సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి.

ఈ సందర్భంగా చిన్నారులు తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జెడ్పి చైర్ పర్సన్ శోభ, ఎమ్మెల్యేలు సురేందర్, హనుమంత్ షిండే, మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా రెవెన్యూ కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందూప్రియ, డిఎఫ్ఓ నిఖిత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

6 వరకు ఇంటిగ్రేటెడ్ పీజీ పరీక్ష ఫీజు గడువు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్స్‌లకు చెందిన 8వ, 10వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ థియరీ, ప్రాక్టికల్ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈనెల 6 వరకు గడువు ఉందని టీయూ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 రుసుంతో ఈనెల 9వ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. రెగ్యులర్ ఎంఏ (అప్లైడ్ ఎకనామిక్స్) అన్ని సబ్జెక్ట్ పరీక్షలకు 500 చెల్లించాలని, ఎం ఎస్సి (ఫార్మసూటికల్ కెమిస్ట్రీ) రెగ్యులర్ అన్ని సబ్జెక్టులకు 600 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. బ్యాక్‌లాగ్ కి (2016 బ్యాచ్ ఒన్‌వర్డ్స్), ఎంఏ (అప్లైడ్ ఎకనామిక్స్) సబ్జెక్టుకి రూ.150 రెండుపైన ఉంటే 500 చెల్లించాలని సూచించారు. ఎంఎస్సి (ఫార్మాసిటికల్ కెమిస్ట్రీ) సబ్జెక్టుకి రూ.175 రెండు కంటే ఎక్కువ ఉంటే రూ..600 చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు యూనివర్శిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

బషీరాబాద్ వాసికి ఉత్తమ డాక్టర్‌గా అవార్డు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన డాక్టర్ నాగరాజ్ కు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ నాగరాజ్ ఆర్మూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ నాగరాజ్ బషీరాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తి అవ్వడం తమ ఊరికి గర్వ కారణమని గ్రామ సర్పంచ్ సక్కారం అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, గ్రామస్తులు పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ డాక్టర్ గా అవార్డు అందుకున్నందుకు నాగరాజ్ కు అభినందనలు తెలిపారు.

ఊరు, వాడ దశాబ్ది వేడుకలు

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఊరువాడ ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేసి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జెండాలను ఎగురవేశారు. పదేళ్లలో తెలంగాణ ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు.

నవతెలంగాణ-విలేకరులు



నిజామాబాద్‌రూరల్ : గుండారం సొసైటీలో..

జాతీయ జెండాలు ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నిజామాబాద్‌రూరల్:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము పాల్దాలో సంఘ అధ్యక్షులు గాడి జితేందర్ జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ఉపాధ్యక్షుడు కౌలాస్ శ్రీనివాస్ సంఘ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుండారంలో చైర్మన్ శ్రీధర్ వైస్ చైర్మన్ సత్య రెడ్డి డైరెక్టర్లు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఆర్మూర్ :పట్టణంలోని ఆర్డీవో, ఏసీపి, డిఎల్‌పీఓ, ఆర్‌డబ్ల్యుఎస్, ఎంపీడీవో, తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా ఆవిష్కరణలు చేశారు. మండలంలోని పెర్కిట్, పిప్రి, గోవింద్‌పేట్, ఆలూరు సొసైటీలలో చైర్మన్లు పెంట బోజారెడ్డి,, సోమ హేమంత్ రెడ్డి ,బంటు మైపాల్, బోజారెడ్డి జెండా ఆవిష్కరణలు చేయగా గ్రామాల్లో సర్పంచులు జెండాలు ఎగురవేశారు. పాఠశాలల్లో లిల్లీపుట్‌లో రామకృష్ణ, శ్రీ భాషితలో సుందర్, నలందలో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్:నూతన మండలంలోని ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పి ఎ సి ఎస్ చైర్మన్ కళ్లెం భోజ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ దత్త్రాద్రి, వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మోతే భోజ కళ చిన్నరెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి మల్లేష్, సంఘం డైరెక్టర్లు, వార్డ్ మెంబర్లు, రైతులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు..

మోపాల్:తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీపీ లతా కన్నీరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కంఠేశ్వర్:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాదు జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు ప్రొఫెసర్ జయ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం రక్త దానాలను శుక్రవారం ప్రారంభించారు.

నిజామాబాద్ నగరంలోని నిషిత కళాశాల విద్యార్థులు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఓం షేక్, ప్రిన్సిపాల్ స్వప్న, కళాశాల కోఆర్డినేటర్ రాజు పాల్గొన్నారు.

మారుతి నగర్ లో గల స్నేహ సొసైటి ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. ముఖ్య అతిథిగా నోముల రాంచంద్రరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు జమీందారి పిల్లలకు మంత్రమే చదువుకోవడానికి అవకాశాలు ఉండేవని తను చదువుకోవడానికి చాలా కష్టపడేవాడని అన్నారు. కార్య క్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి యస్. సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, స్నేహ ప్రాజెక్టు మేనేజర్ మొహిజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి, ఇతర అతిథులను సన్మానించారు.

నుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలను నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ చిత్ర మిశ్రా, నుడా అడ్వైసరి మెంబర్లు , నుడా స్టాఫ్ పాల్గొన్నారు .

విజయ్ హైస్కూల్లో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, పి.సుజాత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై గీతాలను ఆలపించిన టీచర్ని యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపాల్ విజేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఇందిరా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమోహన్, టిటిజీఓ డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ గోపాల్ సింగ్, డాక్టర్ దినేష్, టిఎన్జిఓఎస్ పెద్దోళ్ల నాగరాజు, యుజీ, పిజీ విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కె స్వామి సీనియర్ గైనకాలజిస్ట్ నిజామాబాద్ మాట్లాడుతూ గతం లో కంటే ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు మెరుగుపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాల విభాగాధిపతులు నర్సింగ్ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సురేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజశేఖర్, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ గుణ వీర్ రెడ్డి, ఐకెపి కార్యాలయం వద్ద ఏటీఎస్ కుంట గంగాధర్, రైతు వేదిక భవనం వద్ద రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహంకు పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ మైలారం గంగాధర్ పాల్గొన్నారు

ముప్కాల్:తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.శ్రీకాంత్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ సామ పద్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాస్కరా చారి, రైతు వేదిక, రెంజర్ల, వేంపల్లి సొసైటీలలో ఛైర్మన్లు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల గద్దెల వద్ద మండల అధ్యక్షులు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

మండల కేంద్రంలో గల రైతు వేదిక, రెంజర్ల రైతు వేదికలను ముస్తాబు చేశారు. 21 రోజుల పాటు వేడుకలు ఘనంగా కొనసాగనున్నాయని అధికార పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి అన్నారు.

మెండోర :మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం విక్రమ్ రెడ్డి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపియం విక్రమ్ రెడ్డి , మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి , మండల సమైక్య కార్యాలయ సిబ్బంది , మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్:పట్టకేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత, తహసీల్దార్ శ్రీధర్‌కుమార్, యంపిడివో రాజేశ్వర్, ఏడిఏ మల్లయ్య, యంఈఓ స్వామి, ఏపిఓ నర్సయ్య, ఏపియం శ్రీనివాస్, లు తమ తమ కార్యాలయాలలో జెండాను ఏగురవేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు బొదిరె స్వామి, ఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అఖిల్ లు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో తెలంగాణ జెండాను ఏగురవేశారు.

ఆర్మూర్: పట్టణంలోగల పెర్కిట్ చౌరస్తా వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు శుక్రవారం ఎగురవేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు ధమాకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రలతో పాటు గ్రామాల్లో ఏడవ బెటాలియన్‌లో కమాండ్మెంట్ సత్య శ్రీనివాస్ రావు, తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవిందర్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, తహసిల్దార్లు శ్రీనివాస్ రావు, టివి రోజా, ఎంపిడిఓ లు గోపి బాబు, రాములు నాయక్,ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిని హిమచందన, గ్రామల ప్రత్యేక అధికారులు డిప్‌చంద్, రాజ్ కాంత్ రావు జాతీయ జెండాలను ఎగురవేశారు.

నిజామాబాద్ సిటీ :నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని టిపిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణా అమరవీరులకు నివాళులు అర్పించారు, తెలంగాణా తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమం లో టిపిఎల్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యాదర్శి ముంజ మల్లికార్జున్ గౌడ్ , టౌన్ ప్రెసిడెంట్ గజానంద్, స్వామి ,రాజకుమార్ ,నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో....

జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ అరుట్ల రాజేశ్వర్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, డిప్యూటీ లైబ్రేరియస్ రాజిరెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియస్ తారకం, కంప్యూటర్ ఆపరేటర్ స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ:కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల్లో బందీ అయిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ దేగాం యదాగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణగా మారుస్తానని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనుడు కెసిఆర్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నీళ్ల నియమకాలు నిధుల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాలలో బంది అయిందని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ నాయకులు రేంజర్ల సురేష్, రాష్ట్ర టిఎన్టియుసి నాయకులు కోయేడి నర్సింలు, పార్లమెంట్ టిఎన్టియుసి నాయకులు కల్లేడ గంగాధర్, అర్బన్ సీనియర్ నాయకులు అంబిక సత్యనారాయణ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని, డిచ్‌పల్లి మండల మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శక్కరి కొండా కృష్ణ అన్నారు .మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, మండలంలోని రాంపూర్ (డి) గ్రామ పంచాయతీ లో సర్పంచ్ పాపాయి తిరుపతి, ఉప సర్పంచ్ ఎంకన్నోల్ల రమేష్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శక్కరి కొండా కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్వయం పాలనలో స్వేచ్ఛగా, ఆత్మ గౌరవంతో ఆనందంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర జాతిపిత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ప్రజలందరు సుఖసంతోషాలతో,సుభిక్షంగా అబివృద్ధి పథంలో ముందుకు సాగాలని శక్కరి కొండ కృష్ణ కోరారు. బంగారు తెలంగాణ అభివృద్ధిలో భాగమైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు ని ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నీరడి పద్మారావు, నీరడి దేవరాజ్, నల్లవెల్లి సాయిలు, సీనియర్ నాయకులు విఠల్, అంజయ్య, ఒడ్డేం నర్సయ్య, సతీష్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృతపుర్ గంగాధర్ అధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలసని శ్రీనివాస్, దత్తు, దర్మగౌడ్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: ఆలూర్‌లో..



డిచ్‌పల్లి మండలకేంద్రంలో..



కమ్మర్‌పల్లిలో..



డిచ్‌పల్లి: రాంపూర్(డి) గ్రామపంచాయతీలో



డిచ్‌పల్లి : ఇందల్‌వాయి మండలంలోని తిర్మన్‌పల్లి పంచాయతీలో..



ఆర్మూర్‌లో..

భార్యతో గొడవ పడి వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-ఏర్గట్ల



మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన ఈర్గాల అర్జున్ (37) తన భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్ళిపోయాడు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో ఆచూకీ కనుకున్నా జాడ కనిపించలేదని తమ్ముడు ఈర్గాల గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రాజు శుక్రవారం తెలిపారు. అర్జున్ ఆచూకీ తెలిసిన వారు తన 8712659869 ఫోన్ చేసి తెలపాలని ఎస్ఐ కోరారు.

గోసంగి సంఘం పేరుతో తప్పుడు ప్రచారం చేస్తే ఖబర్దార్

- తీరు మార్చుకొక పోతే ఇళ్ళు ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న గోసంగిసంఘం నాయకులు

గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చెప్పుకుని తిరుగుతున్న నిజామాబాద్ రూరల్ జాగృతి కన్వీనర్ మల్లెల సాయిచరణ్ ంఘంలో చేరికలు అంటూ ఖండువాలు వేయడం పట్ల జిల్లా గోసంగి సంఘం అధ్యక్షులు గంధం రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో జిల్లా గోసంగి సంఘం భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గోసంగి సంఘం జిల్లా గంధం రాజేష్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తల వద్దకు నిజామాబాద్ రూరల్ జాగృతి కన్వీనర్ మల్లెల సాయిచరణ్ జామాబాద్ జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడిగా చెప్పుకొని ఖండువాలు వేయడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గోసంగి సంఘం అనేది కొన్ని దశాబ్దాలుగా కుల సంక్షేమం కోసం పని చేస్తుందని, 1978 లో రిజిస్ట్రేషన్ జరిగిందని, జిల్లాలోని 60 వేల గోసంగి జనాభాతో కుల సంఘం ఎలక్షన్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా జిల్లా గోసంగి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటువంటి సంఘం పేరుతో సాయికిరణ్ తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు అని అన్నారు. జిల్లా గోసంగి సంఘానికి జాగృతి నాయకుడు మల్లెల సాయి చరణ్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆయన అసలు గోసంగి కులస్తుడే కాదని, గోశికే అనే బీసీ కులానికి చెందిన వారు గోసంగి కుల ధ్రువీకరణ పత్రం పొందుతున్నారని, వాళ్లపై త్వరలో ఎస్సి కమిషన్‌ను కలిసి కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయిస్తామని అన్నారు. జిల్లా గోసంగి సంఘం పేరుతో చేసిన తప్పుడు ఆరోపణలపై సాయిచరణ్, గోసంగి ప్రజానీకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గోసంగి ఉద్యోగుల సంఘం (గేవా) జిల్లా అధ్యక్షులు ఈర్నాల లక్ష్మణ్, జిల్లా నాయకులు వెంకటరమణ, కళ్లెం గంగాధర్, కొండపల్లి రమేష్, పవన్, గంగాధర్, బాల్కొండ మండల అధ్యక్షులు పస్థం లింగస్వామి, హనుమంతు, రాజన్న తదితులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ సెలవులు రద్దు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి. రవీందర్ ప్రకటించిన సెలవులను విద్యార్థుల అభ్యర్థన మేరకు రద్దు చేస్తూ వీసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నుండి తెలంగాణా యూనివర్సిటీ పరిధిలోని హాస్టల్స్ (మెయిన్ క్యాంపస్, సౌత్ క్యాంపస్, సారంగాపూర్ క్యాంపస్) తెరిచే ఉంటాయని, తరగతులు రేపటి నుంచి ప్రారంభమవుతాయని సర్క్యులర్ జారీ చేశారు. సమావేశంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

అప్పులకుప్ప కాదు..

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రాష్ట్రం

- మోడీ హయాంలో 80లక్షల కోట్ల అప్పుతెచ్చి ఏం చేశారు?
- తెలంగాణ సాధనలో బీజేపీ పాత్ర శూన్యం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కిషన్ రెడ్డి చిత్రీకరించినట్టు తెలంగాణ అప్పుల కుప్పకాదని, అభివృద్ధి, సంక్షేమ రాష్ట్రం. వాస్తవానికి బీజేపీయే దేశాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేరుతో బీజేపీ గోల్కొండ కోటపై గోల్ మాల్ తతంగం నడిపిందని, తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరుతో కేంద్ర టూరిజం మంత్రి కిషన్ రెడ్డి క్షుద్ర రాజకీయం చేశారని మండి పడ్డారు. కిషన్ రెడ్డి తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధన, పదేళ్ళలో జరిగిన అభివృద్ధి గురించి చెప్పకుండా కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై విషం కక్కడానికే మొత్తం సమయాన్ని కేటాయించారని ధ్వజమెత్తారు. పదేళ్ళలో తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో, ఇక ముందు ఏమిస్తుందో చెప్పకుండా కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలు వల్లెవేస్తూ సొల్లు పురాణం వినిపించారని ఆయన విమర్శించారు. అధికార వేదికపై ఎలా మాట్లాడాలో తెలియని అజ్ఞాని కిషన్ రెడ్డి అని

కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డి అప్పుడప్పుడు తెలంగాణలో కనపడే టూరిస్టు అని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఫ్లై ఓవర్లు ఉన్నాయో, ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయో, ఎంత పంట పండుతుందో, ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో తెలియదని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులది చదువురాని సన్నాసుల సంఘం. ఈ సంఘానికి అధ్యక్షుడు మోడీ అయితే ఉపాధ్యక్షుడు కిషన్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి తొండిమాటల బండిసంజయ్ కాగా నిజామాబాద్ జిల్లా అష్ట దరిద్రపు ఎంపీ అరగుండు అరవింద్ అని, వీరి చదువులు ఫేక్, వీళ్ల వ్యవహారం ఫ్రాడ్. వీరు చెప్పేది ఫాల్స్ అని ఈ చదువురాని మొద్దులకు తెలంగాణ అభివృద్ధి కనిపించడం లేదని దుయ్యబట్టారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల పేరుతో సరికొత్త డ్రామాలకు బీజేపీ తెరలేపిందన్నారు. 14మంది ప్రధాన మంత్రులు రూ. 56 లక్షల కోట్ల అప్పులుచేస్తే ఒక్క మోడీ ప్రభుత్వమే రూ.80లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. ప్రతి క్షణానికి రూ.5.34 లక్షల అప్పు చేస్తుందన్నారు. తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని పదేపదే గొంతు చించుకుంటున్న కిషన్ రెడ్డికి ఇది కనిపించడం లేదా?.దేశంలోని బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు తెలంగాణ కంటే ఎక్కువగా లక్షల కోట్లు అప్పులు చేస్తూ, వడ్డీల కోసం కోట్లకు కోట్లు తగలేస్తున్నా వారికి కనిపించడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం అసలిన్ని లక్షల కోట్ల రూపాయల అప్పు ఎందుకు చేసిందో కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు. మరోవైపు పారిశ్రామికవేత్తలు చెల్లించాల్సిన రూ. 12 లక్షల కోట్లను ప్రభుత్వమే రానిబాకీల కింద రద్దు చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విర్చిన ఘనుడు మోడీ అని జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ సాధనలో బీజేపీ పాత్ర శూన్యం. తెలంగాణ ఉద్యమాన్ని బీజేపీ ముందుండి నడిపిచ్చిందనడం సిగ్గుచేటన్నారు. ఒక్క రోజైనా బీజేపీ ఎక్కడ తెలంగాణ ఉద్యమంలో పాల్గొందో చెప్పాలన్నారు.ఏ ఒక్క బీజేపీ నాయకుడిపై అయినా ఉద్యమ కేసు ఏ పోలీసు స్టేషన్లో నమోదయిందో కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. హామీలు ఇచ్చినవి, ఇవ్వనివి కలిపి 450 పథకాలు అమలు చేస్తున్న దమ్మున్న సీఎం కేసీఆర్ అని అన్నారు. పదేండ్లలో ఒక్క సారీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కేంద్రానికి కనిపించలేదు. ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి దశాబ్ది ఉత్సవాల పేరుతో గోల్కొండ పై కాషాయ సర్కాస్ కంపెనీ దిగిందని అన్నారు. తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బానిసగా మారిందన్న కిషన్ రెడ్డి బీజేపీని శాసిస్తున్న కుటుంబాల గురించి నోరు విప్పాలన్నారు. తెలంగాణ దగా పడ్డ తెలంగాణగా మారిపోయిందన్న కిషన్ రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణ టాప్ అని కేంద్రం అవార్డుల మీద అవార్డులు ఎందుకిస్తున్నదో తెలుసుకోవాల్నఇ తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగల గణేష్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్ , నుడా చైర్మన్ ప్రభాకర్, మాజీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఈగ గంగారెడ్డి, నిజామాబాద్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిర్ప రాజు పాల్గొన్నారు.

సైడ్‌వాల్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా మొండి వాగు సమీపంలో సైడ్‌వాల్ పనులను సర్పంచ్ గౌరాజీ లలితా రాఘవేందర్, మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేశ్ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సహాయ సహకారాలతో రూ.80 లక్షల వ్యయంతో సైడ్ వాల్ తోపాటు రోడ్డు మొరం పనులను పూర్తి చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గడ్డం స్వప్న రామచందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, బీజేపీ మాజీ మండలాధ్యక్షులు మేక సంతోష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఫిక్, స్థానిక నాయకులు రాఘవేందర్, గఫార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాఘవాచారి, లతీఫ్, శ్యామ్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ ఎంపీడీవో శంకర్‌ను రెంజల్ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న ఎంపీడీవో శంకర్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, ఏపీఎం చిన్నయ్య, అంగన్వాడీ కార్యకర్తలు సురేఖ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏపీఎంగా వినోద్ కుమార్



కలెక్టర్, ఎమ్మెల్యే నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏపీఎం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల సెర్ప్ ఐకేపీ ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ తన విధి నిర్వహణలో మహిళ సంఘాల బలోపేతానికి ఉత్తమ సేవలు అందించడంతో శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిజామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే గణేష్ గుప్త, జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్మెన్ విఠల్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు.

ఎల్లారెడ్డి, రామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రులకు కాయకల్ప అవార్డులు



ఎల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట వైద్యులు, సిబ్బంది

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/రామారెడ్డి

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు వచ్చినట్టు సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ శుక్రవారం తెలిపారు. ఆసుపత్రికి అభివృద్ధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాయకల్ప కమిడేషన్ కింద రూ.లక్ష అందనున్నట్లు తెలిపారు.

రామారెడ్డి పీహెచ్సీకి..

రామారెడ్డి : మండల కేంద్రంలోని పీహెచ్సీకి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో కాయకల్ప వార్డును దక్కినట్టు పీహెచ్సీ వైద్యులు సురేష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్సీ పరిధిలోని సాధారణ కాన్పులు, ఓపీ, వ్యాధి నిరోధక టీకాలు వంటి సేవలను గుర్తించి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సేవలందించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ కమిటీకి రూ.55లక్షలు మంజూరు

నవతెలంగాణ-సదాశివనగర్

మార్కెట్ కమిటీకి రూ.55లక్షలు నిధులు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్గం సాయిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నిధులతో కరెంటు ఫిట్టింగ్, ఫ్లంబర్, ప్ర హరీగోడ నిర్మాణం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ గిరిజన గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, దుస్తులు మరెన్నో సౌకర్యాలు గల గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి గానూ తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు, రూ.100 ఫీజు చెల్లించాలని తెలిపారు. ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వడ్ల నాగభూషణం శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోసానిపేట సర్పంచ్ మహేందర్‌రెడ్డి, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అంబాయి ప్రసాద్, నామాల రవి, చింతకుంట కిషన్, గిర్ని రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఎస్ఎంటీ మంజు శర్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో స్టేట్ బ్యాంకు అమలు చేస్తున్న బీమా పథకాలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎంటీ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంతో రూ.2లక్షలు ప్రమాద బీమా పొందాలని ఆమె కోరారు. మరో పథకం ప్రధానమంత్రి సురక్ష బీమాతో రూ.2లక్షలు ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. అటల్ పెన్షన్ యోజన పథకంతో వృద్ధాప్యంలో డబ్బులు పొందే అవకాశాలున్నాయని ఆమె వివరించారు. ఈ బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగం భూషణం, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ శాంతాబాయి, నారాయణరావు, హైదరాబాద్ బ్యాంకు శాఖ అధికారులు ప్రసాద్, అశోక్ చౌహన్, దేవునిపల్లి ఎస్‌బీఐ మేనేజర్ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ వ్యాస్, లిఖిత, లావణ్య, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల జాతర ప్రారంభం

- ఎడ్లబండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట గ్రామంలో శుక్రవారం నుంచి గ్రామదేవతల జాతర ప్రారంభిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటిరోజు గ్రామస్తులు ఎడ్లబండ్లను అలంకరించి గ్రామ సమీపంలోని నాయకమ్మ ఆలయం వద్ద ఊరేగింపుగా వెళ్లారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బీఆర్ఎస్ కార్యాలయాల వద్ద ఆ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- నవతెలంగాణ, విలేకరుల బృందం



బోధన్ : ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి : జెండావందనం చేస్తున్న న్యాయమూర్తి హారిక, తదితరులు



లింగంపేట్ : ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట..



మద్నూర్ : మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట..



మద్నూర్ : చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్



జుక్కల్ : నాగల్‌గావ్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..



రెంజల్‌లో..



కోటగిరి : మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద..



నసురుల్లాబాద్ : రైతువేదిక వద్ద..



రామారెడ్డి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



గాంధారి మండల కేంద్రంలో..



సదాశివనగర్ : ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట జెండావిష్కరణ..



ఎడపల్లి : గురుకుల పాఠశాల ఎదుట..



దోమకొండ : పోలీస్‌స్టేషన్‌లో..

తెలంగాణ ప్రజా ఆకాంక్ష దివస్‌గా నిర్వహించాలి

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా

నవతెలంగాణ-రెంజల్



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి బదులుగా, తెలంగాణ ప్రజా ఆకాంక్ష దివాస్‌గా జరుపుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం విద్యార్థులు, యువత, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఉద్యమించి తమ ప్రాణాలను సైతం అర్పించారని తెలిపారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్ర ప్రజలకు రైతులకు రుణ మాఫీ, నిరుపేదలకు రేషన్ కార్డులు, వృద్ధులకు పింఛన్లు వస్తాయన్న గంపెడాశతో ఎదురుచూసినప్పటికీ అవి ఇంతవరకు నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమానికి సారథ్యం వహించిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హా మీలను మర్చిపోయారని వారు ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షాలు సైతం ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం శోచనీయమని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష దివాస్‌గా జరుపుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు నరేందర్, గంగా ధర్, డివిజన్ నాయకులు రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, ఎస్కే నసీర్, వడ్డెన్న, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-రాజంపేట్



ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన తోడెంగల భవ్యశ్రీ (15) గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి తోడేంగల లక్ష్మి నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసుల వివరాల ప్రకారం.. అరుగొండ గ్రామంలోని తన మేనమామ అల్లుడైన నర్సింలు అంత్యక్రియలు ఉండడంతో తన కూతుర్ని ఇంట్లో ఉండమని చెప్పి వెళ్ళింది. అదే రోజు తిరిగి సాయంత్రం వేల లక్ష్మి నరసవ్వ ఇంటికి చెరుకోగా లోపలి నుంచి గడియ పెట్టడంతో ఎంతగా పిలిచినప్పటికీ భవ్య శ్రీ తలుపులు తీయకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా దూలానికి ఉరివేసుకుని కనిపించింది. గ్రామస్తులు సహకారంతో కిందికి దించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. తన తల్లి ఇంట్లో లేనప్పుడు కూతురు గంటల కొద్ది ఫోన్ మాట్లాడేదని మృతురాలు కాల్ డేటాను పరిశీలించాలని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రాజు పేర్కొన్నారు.

తెలంగాణ నెంబర్ వన్

- 75 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో చేశాం
- ఎమ్మెల్యే జాజాల సురేందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

భారతదేశంలో తెలంగాణ నెంబర్ వన్ అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం రైతు దినోత్సవం ఏర్పాట్లను పద్మాజివాడి రైతు వేదిక వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం 75 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎం.పి.పి గైని అనుసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, బి.ఆర్.యస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, ఎం.పి.టి.సి జూకంటి సుజాత, రైతుబంధు అధ్యక్షుడు ఏలేటి భూంరెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పుల్గం సాయిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మెంగారంలో పెద్దమ్మ బోనాలు


బోనాల పండుగలో గ్రామస్తులు

నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని మెంగారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు శుక్రవారం పెద్దమ్మ బోనాల తీశారు. అదేవిధంగా యాదవులు దుర్గమ్మకు బోనాలను తీశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ నాగరాజు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిడెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ నాగరాజు ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2 శుక్రవారం జిల్లా కలెక్టర్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ల చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రాష్ట్రంలోని అత్యధిక ప్రసవాలు చేసిన పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా నిర్విరామ సేవలు చేశారు. సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుదర్శనం జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ ప్రతిమ రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, వైద్యులు అమృత్ రామ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే 'ప్రత్యేక రాష్ట్ర' ఆకాంక్ష నెరవేరింది

- సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం


కంఠేశ్వర్ : సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


సదాశివనగర్‌లో..

నవతెలంగాణ-విలేకరుల బృందం
కాంగ్రెస్‌తోనే 'ప్రత్యేక రాష్ట్ర' ఆకాంక్ష నెరవేరిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ ఆకాంక్ష నెరవేరేది కాదని స్వయంగా సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

నసురుల్లాబాద్ : నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండలాధ్యక్షుడు నందు పటేల్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి నసురుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మైనార్టీ మండలాధ్యక్షులు యూసుఫ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు భాస్కర్‌గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగ్, మండల కార్యదర్శి శివప్రసాద్ రవి, అయినాల లింగం, తూము సాయగౌడ్, బాన్సువాడ విఠల్, విఠల్ రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సోనియాగాంధీ కృషి వల్లనే వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, ఆఫీజ్, లింబేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సందర్భంగా సాలూర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి 60 ఏళ్ళ ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అల్లే రమేష్ , కిసాన్ సేల్ అధ్యక్షులు మందర్నరవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిద్రపు అశోక్ , ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు అనిల్, దేవదానం, ప్రకాష్, ఇత్తెపు రమేష్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, తగెల్లి దేవారావు, బచ్చు గంగాధర్, బచ్చు సాయిలు, బుద్దే లక్ష్మన్, రాహుల్ లక్ష్మన్, గౌస్, వహీద్, గైని లక్ష్మన్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి దశాబ్ది వేడుకలు చేసుకునే అర్హత లేదు..

సదాశివనగర్ : రైతులను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి దశాబ్ది వేడుకలు చేసుకునే అర్హత లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (పద్మాజివాడి) ముందు జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. సోనియా గాంధీ తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలను చూసి చలించిపోయి ఈ రాష్ట్రాన్ని ఇస్తే ఇక్కడ రాబందుల పాలన జరుగుతుందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ రాష్ట్రంలో కాంట్రాక్టులు, కమీషనతో దోచుకు తింటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలైనా తెలంగాణ రాష్ట్రంలో పేదల బతుకులు మారలేవన్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను గొప్పగా చెప్పుకుంటుందని, కానీ గత కొన్ని రోజుల నుంచి వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తానని చెప్పిన కేసీఆర్‌కు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

గాంధారి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్ : ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ అధ్యక్షతన సోనియాగాంధీ చిత్రపటానికి మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, ఎమ్మెల్ రాజు, లచ్చేవారు నితిన్, సోక్కుల సాయిలు, కార్తిక యాదవ్, సిద్ధ సాయిలు, ఎల్.కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికే దశాబ్ది ఉత్సవాల డ్రామా..

కంఠేశ్వర్ : వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి దశాబ్ది ఉత్సవాల డ్రామా టీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిందని మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో, సోనియా గాంధీ ఆదేశంతో ఏర్పడ్డదే తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. దశాబ్దికాలంగా యువకులు, నిరుద్యోగులు, రైతులు, బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేర్చకపోగా, తెలంగాణ ప్రజల జీవితాలు మారకపోగా, ఆందోళనకు గురికావాల్సిన పరిస్థితిని కేసీఆర్ సష్టించాడని, కచ్చితంగా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకునే నైతిక హక్కు లేదు అని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవీరుల కుటుంబాలను ఆదుకునేలా నెలకు 25 వేల రూపాయల పెన్షన్, గుర్తింపు కార్డు, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, తెలంగాణ ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కేసీఆర్ ,బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలను సరిదిద్ది అమరవీరుల ఆశయాలను, సోనియా గాంధీ లక్ష్యాలను నెరవేర్చే విధంగా రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని సుదర్శన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,రూరల్ ఇంచార్జి భూపతి రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, కార్పొరేటర్ రోహిత్, జిల్లా ఓ బి సి అధ్యక్షులు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అభుద్ బిన్ హందాన్, పిసిసి మెంబర్ ఈసా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్ పల్లి : మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాలుగుకోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల కల నెరవేర్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాల అభిషేకం చేసినట్టు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్, వసంతరావు తెలిపారు.

మోపాల్ : మోపాల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ భూపతి రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. సోనియా గాంధీ చిత్రపటానికి కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డితో కలిసి పాలాభిషేకం చేశారు.

జరిగింది. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. 2001 మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలి దానాలు చేసుకుంటే తెలంగాణ ఏర్పడిందని నీరు, నియామకాలు, నిధులు అనే పేరుతో తెలంగాణ సాధించుకుంటే నీరేమో పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కి అమ్ముకుంటు న్నాడని, నిధులేమో ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పగి స్తున్నారని నియామకాలు ఏమో తన కుటుంబానికి అందజేస్తున్నాడు ఘాటుగా విమర్శించాడు. కాలేశ్వరం ప్రాజెక్టు కోసం ఒక లక్ష ఇరవై వేల కోట్లు పెట్టి కడితే దానివల్ల ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని కేవలం పర్సంటేజీల కోసమే రీ డిజైన్ చేసి అధిక వ్యయంతో పనులు చేపడుతున్నారని ఆయన తెలిపారు. నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాణహిత చేవెళ్ల ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అయ్యాయని వాటి వల్లనే ఈరోజు పంటలు పండించుకుంటున్నారని ఆయన తెలిపారు. కనీసం రైతులకు వడ్ల పైసలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. వడ్ల అమ్ముకొని రెండున్నర నెలలు కావస్తున్న ఇప్పటికే చాలామంది రైతులకు తమ ఖాతాలో డబ్బులు జమ చేయలేదని కేవలం తమ పబ్లిసిటీ కోసమే దశాబ్ద ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం తప్ప దీని వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఇప్పటికైనా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ ఒక పద్దతి ప్రకారం జరిపించాలని నిరుద్యోగుల పొట్ట కొట్ట వద్దని, తమ పార్టీ అధికారంలోకి రాగానే పేద కుటుంబాలకు ప్లాట్లు ఇచ్చి ఐదు లక్షల వరకు గహ నిర్మాణానికి సహాయం అందిస్తామని, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తామని, 2 లక్షల వరకు రుణమాఫీ కచ్చితంగా అధికారంలోకి రాగానే మొదటి నెలలోనే చేసి తీరుతామని ఆయన తెలియజేశారు. ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమరవీరుల కుటుంబాలు 1200 వరకు ఉన్నాయని వారికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అమరవీరుల కుటుంబాల ఇంట్లో ఉన్న వద్దులకు ప్రతి నెల ఇంటికి 25వేల పెన్షన్ ఇస్తామని, ఉద్యమంలో జైలు పాలైన వ్యక్తులకు స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి ఐడి కార్డ్స్ అందజేసి వారిని గౌరవిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చామకూర అనిల్ రెడ్డి గంగారెడ్డి, చందూర్ సాయి రెడ్డి, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

లింగంపేట్ : మండల కేంద్రంలో సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పార్టీ కార్యవర్గ జెండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు నల్లమడుగు షరీఫ్, నారా గౌడ్ సత్యం, కొలగారి రాజు, అర్షత్, దర్శనం సాయిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి సోనియా రుణం తీర్చుకుందాం

- నేషనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్


మాట్లాడుతున్న శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
తెలంగాణ ఇచ్చిన తల్లి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియమ్మ రుణం తీర్చుకుందామని బూత్ జోడో యూత్ నేషనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దాపురంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యక్రమ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఏ రాష్ట్రంలో అయినా పార్టీ అధికారంలోకి రావాలంటే యూత్ సహకారం తప్పనిసరి అని అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలుపు కోసం యువత సహకారం తీసుకుంటామని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాలను వినియోగించుకునేందుకు బూత్ జోడో యూత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని 250 బూతుల్లో ఒక్కొక్క బూతుకు ఐదుగురిని నియమించి వారికి తమ తరపున శిక్షణ ఇచ్చి రానున్న రోజుల్లో వీరి సేవలు పార్టీ గెలుపు కోసం వినియోగించుకుంటామని తెలిపారు. అదేవిధంగా గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారం, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పీసీసీ డెలిగేట్ విట్టల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాధవరావు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ


ఆవిర్భావ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోపాల్
మండలంలోని మంచిప్ప గ్రామంలో నీ కాముడు కాంతలో గల ప్రదేశంలో చాకలి ఐలమ్మ విగ్రహం, స్కూల్ చౌరస్తాలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటుకోసం శుక్రవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ ఇందూరు సిద్ధార్థ మాట్లాడుతూ తెలంగాణ సహకారమైన రోజున గొప్ప వ్యక్తుల కోసం భూమి పూజ చేయడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. గ్రామ ప్రజలందరూ సహకారంతో పోరాట యోధుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం శుభసూచికమని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, కోఆప్షన్ సభ్యుడు, వి డి సి ప్రెసిడెంట్ నవీన్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-ఆర్మూర్
ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గ పరిధిలో పర్యటించనున్నారు. ఆలూరు ,నందిపేట్ మాక్లూర్ లలో గల పి ఎ సి ఎస్ లో గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు, తెలంగాణ రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తెలిపారు

దీక్ష దివస్ కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో జూన్ 2 నుండి 12 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్షా దివస్ కార్యక్రమం కరపత్రాలను నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు సారా సురేష్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి దశాబ్దం అవుతుందని దశాబ్ది సంబరాన్ని ఒక ఉత్సవంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున జరుపుతున్న తెలంగాణ ప్రజల ఆశ ఆకాంక్ష ఎంత మేరకు నెరవేరింది ఉద్యమకారులు, విజ్ఞానులు ఆలోచించాలన్నారు. వందలాదిమంది బలిదానాలు చేసినా వారి ఆశలు, ఆకాంక్షలు ఈ పదేళ్లలో నెరవేరలేదన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన పార్టీ అధికారంలోకి వచ్చిన ఇచ్చిన వాగ్దానాలు మాత్రం అమలు పరచలేదని విమర్శించారు. అవినీతి పెరిగి బయటి శక్తుల ప్రాబల్యమే కొనసాగుతుందని, ప్రజాస్వామిక హక్కులు హరించబడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఆకాంక్షల దివాసుగా జరపాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభ పిలుపునిచ్చిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జూన్ 2 నుండి 12వ తేదీ వరకు ఆకాంక్షలు కోర్కెలు సమస్యలపై వివిధ కార్యక్రమాలు చేపట్టి, 12వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రదర్శనలు, దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యక్క, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

డిఏను చెల్లిస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయం

నవతెలంగాణ-ఆర్మూర్
రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా టీఎస్ ఆర్టీసీ గత సంవత్సరం జూలైలో ఇవ్వవలసిన 4.9 డిఏను చెల్లిస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవి చందర్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు దాదాపు 29 రోజులపాటు సకలజనుల సమ్మెలో పాల్గొని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని తెలిపారు.

టీబీ ప్రాణాంతకమైన వ్యాధి

- నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- వైద్యులు రాజ్‌కుమార్


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎడపల్లి
ప్రపంచంలోనే అతి భయంకరమైన వ్యాధి టీబీ వ్యాధి అని దీని నివారణకు ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వెలుగు ఎడపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారి రాజ్‌కుమార్ అన్నారు. ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు దేవ కుమారి, ఆశావర్కర్ శ్యామల, గ్రామపెద్దలు ఎర్ర అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా హాస్టల్ సెలవుల రద్దు

- విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీలో జూన్ 1 నుండి 9 వరకు హాస్టల్ లకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ సెలవులు ప్రకటించారు. తిరిగి తాత్కాలికంగా హాస్టల్ సెలవులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. తాత్కాలికంగా కాదని సెలవుల ప్రకటనను వెనక్కి తీసుకోవాలని, అధికారికంగా సర్కులర్ జారీ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు సంతోష్ , శివ డిమాండ్ చేశారు. శుక్రవారం వీసీ ఛాంబర్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు అధికారికంగా సర్కులర్ ఇచ్చేదాకా చాంబర్ నుండి కదలమని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. వైస్ ఛాన్సలర్‌కు విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య తీవ్రవాగ్వాదం చోటు చేసుకుంది. యూనివర్సిటీ లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీస్తున్నందుకు గాను ఉద్యమాన్ని ఆపడానికి హాస్టల్‌కు కావాలని సెలవులు ఇచ్చారని, మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా అడ్డంకులు సృష్టించిన, కేసులు పెట్టిన అవినీతి ,అక్రమాలపై మా పోరాటం ఆగదని, విద్యార్థులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, సాయి తేజ, రమేష్ , నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఉత్తమ సీసీగా పీరియా



నవతెలంగాణ-కమ్మర్ పల్లి
జిల్లాస్థాయి ఉత్తమ ఐకేపీ సిసిగా మండలంలోని చౌట్ పల్లి క్లస్టర్‌లో పనిచేస్తున్న లాకావత్ పీరియా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉత్సవాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ల చేతుల మీదుగా ఉత్తమ సిసిగా పీరియా అవార్డు అందుకున్నట్లు మండల ఐకేపీ ఏపీఎం కుంట గంగారెడ్డి తెలిపారు. మండలంలో అమీర్ నగర్, ఇనాయత్ నగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చక్కగా నిర్వహించి రైతులకు సేవలు అందించడంతోపాటు, చౌట్ పల్లి సహా క్లస్టర్ పరిధిలోని 5 గ్రామ సమాఖ్యలు లాభాలలోకి వచ్చేలా చేయడం, మహిళా సంఘాలకు ఉత్తమ సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించిన పీరియాను మొత్తం జిల్లాలోనే ఉత్తమ సిసిగా ఎంపిక చేసినట్లు ఏపీఎం గంగారెడ్డి వెల్లడించారు. పీరియాను సిబ్బంది తోపాటు పలువురు అభినందించారు.

విజయవంతంగా కంటి వెలుగు


కంటిపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయవంతంగా చివరి దశకు చేరుకుంటుందని కంటి వెలుగు వైద్యురాలు వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. గ్రామంలో 2100 మందిని లక్ష్యంగా పెట్టుకొని కంటి శిబిరం నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 800 మందికి చికిత్సను అందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమం 13 జూన్ వరకు జరుగు తుందని వైద్యాధికారి డాక్టర్ వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆప్తాల్మిక్ అధికారులు ప్రకాష్, లికిత, డేటా ఎంట్రీ ఆపరేటర్ అనిల్, ఆరోగ్య కార్యకర్తలు అరుంధతి, భానుప్రియ, ఆశా కార్యకర్తలు పాశం జ్యోతి,బండ ప్రమీల, ప్రియాంక తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బోరు బావికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్
మండల కేంద్రంలో దులుగుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న (శుక్రవారం దేవుడు గుడి) మందిరం వద్ద జిల్లా బీసీ సంఘ నాయకులు, ఉమ్మడి బాల్కొండ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు జోగు సంగీత-నర్సయ్య దంపతులు తమ స్వంత ఖర్చులతో నీటి వసతికి బోరు వేయించారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. నూతన అమ్మవారి ఆలయం కోసం దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పృథ్వివల్లభ్, దాసరి నర్సింగ్ దాస్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల విజయ్, 70 మంది సంఘ పెద్దలు, సర్వసమాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగం ఎప్పుడు ఇస్తారు

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
ముఖ్యమంత్రి సార్... ఇంటికో ఉద్యోగం ఎప్పుడు ఇస్తారు అని నిరుద్యోగ యువతకు తెలియజేయలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశం గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సామాజిక తెలంగాణ ఏర్పాటు జరగడంలేదని, ప్రభుత్వ పథకాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, వృద్ధులకు మినహా మిగిలిన పథకాలన్నీ అనర్హులకు కట్టబెట్టడం మూలంగా నిరుద్యోగం మరింత పెరిగిపోతుందని అన్నారు. సంబంధ ప్రజానీకానికి ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కమలాపురం రాజన్న, అడ్డికే రాజేశ్వర్, పి.రంజిత్,సక్కి సురేష్ పాల్గొన్నారు.